క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన

చౌటుప్పల్ : మండల పరిధిలోని పంతంగి, ఎస్. లింగోటం, నేలపట్ల గ్రామాల్లో ఎన్నికల పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం ఆదివారం పర్యటించారు. ఆయా గ్రామాల్లోని సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. తూప్రాన్‌పేట గ్రామంలో హోం ఓటింగ్ ను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ హరికృష్ణ, సీఐ ఎస్.దేవేందర్, ఎస్సై యాదగిరి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు బి.రాంరెడ్డి, కె.సుధాకర్‌రావు తదితరలు పాల్గొన్నారు.

ఆదరించండి అభివృద్ధి చేస్తా



మాట్లాడుతున్న వేముల వీరేశం

రామన్నపేట : ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపిస్తే గ్రామాలను అన్నివిధాల అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. ఆదివారం మండలంలోని ఎన్నారం, కక్కిరేణి గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జినుకుల ప్రభాకర్, శోభారాణి, కక్కిరేణి విజయ్‌కుమార్, రవిందర్‌రెడ్డి, రామిని రమేష్, ఎండీ జమీరొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

భువనగిరిటౌన్ : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం పట్టణంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వినాయకచౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక నాయకులు రామచంద్రయ్య, జహంగీర్, డాకురి సురేష్, నరేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నిజాయితీగా ఓటు వేయాలని ప్రతిజ్ఞ

గుండాల : రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి వ్యక్తి నీతి, నిజాయితీతో ఓటు వేయాలని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఆదివారం అధికారులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, ఆవుల సురేందర్, మల్లయ్య, సీలా రేబీ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే చేనేత రంగం అభివృద్ధి

చౌటుప్పల్ : కాంగ్రెస్‌తోనే చేనేత రంగం అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలో టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మ, వెంకటేశం, రమాశంకర్, గడ్డం జయశంకర్, చెరుకు భిక్షపతి, పొట్టబత్తిని వాసుదేవ్, వడ్డేపల్లి నర్సింహ, కొలను మధు తదితరులు పాల్గొన్నారు.

మందుల సామేల్‌కు మద్దతుగా పాదయాత్ర

అడ్డగూడూరు : తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌కు మద్దతుగా ప్రజా సంఘాలు, యూత్ కాంగ్రెస్, నిరుద్యోగ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఆదివారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య స్వాగతం పలికారు. కార్యక్రమంలో చంద్రయ్య, పాండు, జహంగీర్, నాగరాజు, మధు, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మందుల సామేల్‌ను గెలిపించాలని ర్యాలీ

మోత్కూరు : తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని రాగిబావి గ్రామంలో ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పైళ్ల సోమిరెడ్డి, పాండు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మండలంలోని దాచారం గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆదివారం తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, పైళ్ల సోమిరెడ్డి, రాచకొండ బాలరాజు, కర్నె జ్యోతి, పన్నాల మనోజ్, మహేష్, రమేష్, మహేష్, నవీన్, రమేష్, రాజు, రమేష్, నవీన్, నరేష్, నజీర్, ప్రవీణ్, గణేష్, ఉదయ్, వివేక్, నిఖిల్, ఉదయ్ పాల్గొన్నారు.

కిషోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

అడ్డగూడూరు : తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి, మాజీ ఎంపీటీసీ జనార్దన్‌రెడ్డి, ఉపసర్పంచ్ రణదీర్ రెడ్డి, విద్యాసాగర్, అరవింద్, సోమిరెడ్డి పురుషోత్తంరెడ్డి,నర్సిరెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పనకబండ గ్రామంలో తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, స్వామి, సర్పంచ్ బత్తిని తిరుమలేష్, ముత్యాలు, ధనుంజయ్, మత్స్యగిరి, నర్సయ్య, బత్తిని మహేష్, నాగార్జున, ప్రభాకర్, దస్తగిరి, అంజయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే ఆగమే



ఆత్మకూరు(ఎం): రహీంఖాన్‌పేటలో మాట్లాడుతున్న గొంగిడి సునీత



యాదగిరిగుట్ట : పార్టీలోకి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

- ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత

ఆత్మకూరు(ఎం) : కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే తెలంగాణ రాష్ట్రం ఆగమైతదని బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రహీంఖాన్‌పేట, కప్రాయపల్లి, మోదుబావిగూడెం, టి.రేపాక, ఉప్పలపహాడ్, పారుపల్లి, కొరటికల్, పల్లెపహాడ్ గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్‌కు ఒక్క సారి చాన్స్ ఇస్తే తెలంగాణ ప్రజలను బిచ్చగాళ్లుగా మారుస్తారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాదర్బార్‌తో ప్రతి శనివారం నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటున్న ఒకే ఒక్క ఎమ్మెల్యేను తానేనని, ప్రజలు మూడో సారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, కోఆర్డినేటర్ నాతి రాజు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లగ్గాని రమేష్‌గౌడ్, జిల్లా నాయకులు భాషబోయిన ఉప్పలయ్యయాదవ్, కాంబోజు భాను, దేవరపల్లి ప్రవీణ్‌రెడ్డి, నిమ్మరెడ్డి వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు దుంప వెంకటమ్మ, బబ్బురి మాధవి, ఆకుల సరిత, ఏనుగల ప్రమీల, కోల సత్తయ్య, ఎంపీటీసీ దుంప వెంకటేష్, దయాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : గొంగిడి సునీత

ఆలేరురూరల్ : పేదల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆ పార్టీ ఆలేరు అభ్యర్థి గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పద్మశాలి మహిళలకు మేలు చేసే విధంగా సౌభాగ్యలక్ష్మి పథకం అమలు చేస్తామని, ప్రతి మహిళకు రూ.3వేలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్, మదర్ డైయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి మాజీ సర్పంచ్ దాసి సంతోష్, కౌన్సిలర్లు బేతి రాములు, అడెపు బాలస్వామి, బింగి రవి, చింతకింది మురళి, పాశికంటి శ్రీనివాస్, వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేశం పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ స్కీమ్‌లను వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తుంగ కుమార్, గ్రామ అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, చాడ రాజు, అశోక్, రమేష్, సంతోష్‌రెడ్డి, రమేష్, రవి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు అండగా ఉండాలి

యాదగిరిగుట్ట : బీఆర్‌ఎస్ పార్టీకి ఆలేరు ప్రజలంతా అండగా ఉండాలని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో గొంగిడి సునీతను ఓట్లు వేసి అధిక మెజార్టీతో ఇవ్వాలని ఎన్.డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆలేరు, యాదగిరిగుట్ట పట్టణాలతో పాటు కొండాపూర్, కొల్లూరు గ్రామాలకు చెందిన పలువురు ఆయా పార్టీలకు రాజీనామా చేసి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ అంటే స్కీములని.. అదే కాంగ్రెస్ అంటే స్కామ్‌లన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, ఆరె యాదగిరిగౌడ్, పుట్ట మల్లేష్‌గౌడ్, ముక్కెర్ల సతీష్‌యాదవ్, పాండవుల భాస్కర్‌గౌడ్, సంపత్‌కుమార్, పేరబోయిన సత్యనారాయణయాదవ్ తదితరులున్నారు.



ఆత్మకూరు(ఎం) : ఓటు అభ్యర్థిస్తున్న సునీత

కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టాలి

గుండాల : కాంగ్రెస్ నాయకులను ఎన్నికల్లో తరిమికొట్టాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బండకొత్తపల్లి, వస్తాకొండూర్, పెద్దపడిశాల, తుర్కలశాపురం, అంబాల, గుండాలలో ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ కావాలా ? కరెంటు కావాలా ? అంటూ ప్రజలను అడిగారు. భువనగిరి ఎంపీగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని గెలిపిస్తే గుండాల మండలానికి ఏమి ఇచ్చారని ప్రశ్నించారు. భూ కబ్జాలకు పాల్పడే వ్యక్తి బీర్ల అయిలయ్యకు ఓటు వేస్తే మురిగి పోతుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు భిక్షమమ్మ, పిట్టల హేమలత, జె.భిక్షమయ్య, అబ్బులు, యాస భాషిరెడ్డి, దార సైదులు, మూగల శ్రీనివాస్, సంగి వేణుగోపాల్, మల్లయ్య, రాములు, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐటీ, ఫార్మా కంపెనీలు తెస్తా

తెలంగాణ తెచ్చుకుందే నీళ్లు, నిధులు, నియామకాల కోసం. కానీ, ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. యువతను మద్యానికి బానిసలను చేస్తూ లిక్కర్ ద్వారా ప్రభుత్వం ఆదాయం సమకూర్చుకుంది. దీనికి తోడు స్థానిక ఎమ్మెల్యే ధనార్జనే ధ్యేయం తప్పా.. ప్రజల శ్రేయస్సు దష్ట్యా ఒక్క పని చేయలేదు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు. ఎమ్మెల్యేగా గెలిస్తే కేంద్రంతో కొట్లాడి ఐటీ, ఫార్మా కంపెనీలు తీసుకువస్తా. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయిస్తా. ఇల్లులేనివారికి ఇల్లు నిర్మించి ఇస్తాం.



మెరుగైన విద్య, వైద్యం

గిరిజనులకు ప్రత్యేకంగా రెసిడెన్షియల్, జూనియర్ కాలేజీలు నిర్మిస్తా

- గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తా
- ప్రజలు మార్పుకోరుకుంటున్నారు
- నా విజయం ఖాయం

ఆలేరు బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్

సాక్షి, యాదాద్రి : ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు లేవు. ఉపాధి, విద్య అవకాశాలు లేక ఎందరో ఈ ప్రాంతం నుంచి వలసపోతున్నారు. కాళేశ్వరం జలాలు ఎప్పుడు ఇస్తారో తెలియదు. వీటితో పాటు మరెన్నో సమస్యలు పేరుకుపోయాయి. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. ఎమ్మెల్యేగా విజయం సాధిస్తానని బీజేపీ ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి పడాల శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. ఆయన 'సాక్షి'తో మాట్లాడారు.

భూ నిర్వాసితులకు అండగా ఉంటా

యాదాద్రి ఆలయం అభివృద్ధి తర్వాత యాదగిరిగుట్టలో ఆటోలు, చిరువ్యాపారుల్లో చాలామంది జీవనోపాధి కోల్పోయారు.కాళేశ్వరం కాలువల నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి ఐదేళ్లు గడిచినా పరిహారం ఇవ్వలేదు. ముఖ్యంగా రాజాపేట మండలంలో నిర్వాసితుల భూములు ధరణిలో ఎక్కించకుండా ఇబ్బంది పెడుతున్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంది. రాష్ట్రంలోనూ అధికారంలోకి రాబోతున్నాం. విద్యావంతుడినైన నాకు ప్రజలు ఓటు వేసి గెలిపించాలి.

20వేల మెజార్టీతో గెలుస్తా

ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు ప్రజలు అడ్డుకుంటున్నారు. ఏం చేశావ్, ఎందుకొచ్చావ్ అంటూ ప్రశ్నిస్తున్నారు. పేదలకు ఇళ్లు కట్టించలేదు, బీసీబంధు, దళితబంధు ఇప్పించలేదు, ఉపాధి చూపించ లేదు, గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించడంలో ఎమ్మెల్యే విఫలం అయ్యారు. 20వేల మెజార్టీతో నేను విజయం సాధిస్తాం.

ఉచిత విద్య అందించేందుకు ప్రయత్నం

మెరుగైన విద్య, వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటా. ముఖ్యంగా నిరుపేదలకు ఉచిత విద్య అందించడమే నా లక్ష్యం. అందుకోసం గిరిజనులు ఎక్కువగా ఉన్న తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాల్లో వారికోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ జూనియర్, డిగ్రీ కళాశాలలు నిర్మిస్తా. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేవు. ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయిస్తా. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తా.

అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా



రాజాపేట : మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

రాజాపేట : ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ఆలేరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులుతో కలిసి ఆదివారం మండలంలోని బొందుగుల, సోమారం, లక్ష్మక్కపల్లి, దూదివెంకటాపురం, పారుపల్లి, లక్ష్మక్కపల్లి, కుర్రారం, బసంతపురం తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటువేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, నాయకులు వీరారెడ్డి, పెంటయ్యగౌడ్, నీలం పద్మ, కొండల్‌రెడ్డి, మాసిరెడ్డి సురేందర్ రెడ్డి, బొంత సుధాకర్, సిలివేరు బాలరాజు గౌడ్, రాంజీ నాయక్, విఠల్ నాయక్, ఇంజ నరేష్, యాదేష్, రంగ నరేష్, ఎస్‌కే షరీఫ్, బత్తిని పాండు, క్లోం పాండు పాల్గొన్నారు.

లప్పానాయక్ తండాకు అండగా ఉంటాం

యాదగిరిగుట్ట రూరల్ : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా బస్వాపురం రిజర్వాయర్‌లో సర్వం కోల్పోయిన మండలంలోని లప్పానాయక్‌తండాకు అండగా ఉంటామని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం తండాలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భరత్‌గౌడ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

బీర్ల అయిలయ్య గెలుపునకు కృషి చేయాలి

ఆత్మకూరు(ఎం) : సీపీఐ బలపరిచిన ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య గెలుపు కోసం సీపీఐ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, లక్ష్మీనర్సయ్య, ఉప్పల ముత్యాలు, జక్క దయాకర్‌రెడ్డి, మారుపాక వెంకటేష్, ఎల్లంకి మహేష్, కల్వల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ సభ్యుడు నల్ల శ్రీనివాస్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన నల్ల మల్లేశం, జనార్దన్, శ్రీనివాస్, రమేష్, అదే విధంగా సూరారం గ్రామానికి చెందిన యువకులు ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గులాబీ కండువాలను కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సతీష్, గ్రామశాఖ అధ్యక్షుడు గర్దాసు విక్రం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించాలి

భువనగిరిటౌన్ : కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ సమావేశం నిర్వహించారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, వెల్దస్ నరసింహ, ముదిగొండ బసవయ్య, వసంత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు మేలు



భూదాన్‌పోచంపల్లి : ప్రజలకు అభివాదం చేస్తున్న అనిల్‌కుమార్‌రెడ్డి



వృద్ధులను ఓటు అడుగుతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

- భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, కాంగ్రెస్‌పార్టీ పేదల పక్షపాతి అని ఆ పార్టీ భువనగిరి అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని భీమనపల్లి, హైదర్‌పూర్, పోచంపల్లి పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రేషన్‌కార్డులు రాలేదని అన్నారు. నాటి కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్పా, కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యమన్నారు. మూసీ ప్రక్షాళన, మూసీబ్రిడ్జిల నిర్మాణం, పోచంపల్లిలో 30పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల ఏర్పాటులో స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. ఎన్నికల ముందు అధికారం పార్టీ ప్రలోభాలకు గురికావద్దని కోరారు. ప్రజల పక్షాన నిలుస్తున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం భీమనపల్లి గ్రామానికి చెందిన చిల్వేరు భూషన్, పోచంపల్లికి చెందిన నోముల పాండుతో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, గడ్డం వెంకటేశ్, గునిగంటి రమేశ్, కౌన్సిలర్లు భోగ భానుమతివిష్ణు, మోటె రజిత రాజు, కుడికాల సృజన, మెరుగు శశికళ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోముల మమత, మక్తాల వెంకటేశ్, తడక గౌరీశంకర్, అనిరెడ్డి జగన్‌రెడ్డి, మర్రి రాజిరెడ్డి, కంటె లింగస్వామి, ఆదిమూలం శ్రీను, మేడబోయిన జంగయ్య, గునిగంటి వెంకటేశ్, కుక్క కుమార్, మచ్చ శేఖర్, కీర్తి సంజీవ, జినుకల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ఆర్ల మల్లేశ్, ప్రధానకార్యదర్శి విక్రమాదిత్య, మైలుగాని రమేశ్‌తో పాటు పలువురు యువకులు ఆదివారం కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అల్లుడు అలోక్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నలచ్చి లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పడాల నర్సింహ, శివరాంరెడ్డి, చొక్కారెడ్డి, మీసాల స్వామి, ఆమనగంటి శివశంకర్ పాల్గొన్నారు.

అనిల్‌కుమార్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలి



కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి బొట్టుపెట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

వలిగొండ : భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని అధికంగా ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కుమారుడు కుంభం శ్రీరాంరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని టేకులసోమారం, సంగెం, గోకారం, వెల్వర్తి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ హామీలను ప్రజలకు వివరిస్తూ, ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే అనిల్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, వైస్ ఎంపీపీ బాధరాజు బాలనర్సింహ, వాకిటి అనంతరెడ్డి, బద్దం సంజీవరెడ్డి, చేగురి భిక్షపతి, చేగురి మల్లేశం, రేఖల శ్రీనివాస్, మల్లం వెంకటేష్ , ఎడవెల్లి యాదయ్య, స్వామి, శనిగారం పాండు, వెంకటేశం, మహిపాల్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం



భువనగిరి : ఓటు అభ్యర్థిస్తున్న పైళ్ల శేఖర్‌రెడ్డి



భువనగిరి : కరపత్రం అందజేసి ఓటు అడుగుతున్న చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

- భువనగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ భువనగిరి అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. అదివారం పట్టణంలోని 25, 27వార్డుల్లో ఆయన ఇంటింటికి తిరుగతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓ టర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, రాజేందర్‌రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రసన్న, వెంకటేశ్వర్‌రావు, సుధాకర్‌రెడ్డి, చిరంజీవి పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి..

బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి పట్టణంలోని 17వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చెన్న స్వాతిమహేష్, గోమారి సుధాకర్ రెడ్డి, రాచమల్ల రమేష్, నువ్వుల సత్యనారాయణ, జితేంధర్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.



భువనగిరి : ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

భూదాన్‌పోచంపల్లి : బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలపించాలని కోరుతూ 13వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, 5వ వార్డులోని బీసీ కాలనీలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చింతకింది కిరణ్, భోగ కిరణ్, అంజనేయులు, రంగ మధు, రాజు పాల్గొన్నారు. అలాగే శివారెడ్డిగూడెం గ్రామంలో జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి ఆధ్వర్యంలో పైళ్లను గెలిపించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, బొక్క అమృతమ్మ ధర్మారెడ్డి, రాజేందర్, సరసాని నర్సిరెడ్డి, మేకల రవీందర్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న పైళ్ల శేఖర్‌రెడ్డి

బీఆర్‌ఎస్ పాలనలోనే కులవృత్తులకు పూర్వ వైభవం

వలిగొండ : బీఆర్‌ఎస్ పాలనలోనే కులవృత్తులు పూర్వ వైభవం సంతరించుకున్నాయని..బేడ బుడిగ జంగాలు, హోలియ దాసరి కులాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ కృషి చే స్తుందని ఆ పార్టీ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన బేడ బుడిగ జంగాల, హోలియ దాసరి కులాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. మూడోసారి సారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బేడ బుడగ జంగాల కులాలు, హోలియ దాసరి కులాలకు చెందిన వారందరికీ వంద శాతం దళిత బంధు పథకం అందజేస్తామన్నారు. కులాల వారికి కమ్యూనిటీ భవనాలు, బుడగ జంగాల కులాలని ప్రత్యేకంగా మినీ ఫంక్షన్ హాలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయితేనే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. నిరుపేదల సంక్షేమానికి అనేక పథకాలు తీసుకొచ్చారన్నారు. బీఆర్‌ఎస్‌కు ఈ ఎన్నికల్లో అండగా నిలిచి మరోసారి అధికారం కట్టబెట్టాలన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలకు నమ్మితే మోసపోవడం ఖాయమన్నారు. ఈ నెల 30న జరగనున్న ఎన్ని కల్లో ప్రతిఒక్కరూ బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి తన ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, పలుసం రమేష్ , శ్రీరాముల నాగరాజు, రాములు, మొగుళ్ల శ్రీనివాస్, మామిళ్ల ర త్నయ్య, సత్యనారాయణ, ప్రభాకర్ , రవి పాల్గొన్నారు.

బీజేపీకి ఓటేస్తే బీఆర్‌ఎస్‌కు వేసినట్టే



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: బీజేపీకి ఓటేస్తే బీఆర్‌ఎస్‌కు వేసినట్లేనని మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మర్రిబావితండాలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు రిజర్వేషన్లు ఇస్తానని చెప్పిన కేసీఆర్ ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. పోడు భూముల సమస్య తీరుస్తానని ఇప్పటివరకు ఆ సమస్యలు పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ వస్తే పేదోళ్ల రాజ్యం వస్తుందని.. గిరిజనులకు న్యాయం జరుగుతుందన్నారు. పోడు భూముల సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లకంటి సత్యం, ఎంపీపీ గుత్తా ఉమాదేవి, ప్రేంచందర్‌రెడ్డి, కరెంటోత్ శ్రీను, భిక్షపతినాయక్, బుజ్జి, రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.